తిరుమలలో చంద్రబాబు

- నేడు శ్రీవారి దర్శనం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి దర్శనార్థం టిటిడి అధినేత నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. గాయత్రి నిలయంలో కుటుంబసభ్యులతో కలిసి రాత్రి బస చేశారు. శుక్రవారం ఉదయం వరాహస్వామిని, తర్వాత శ్రీవారిని దర్శించుకోనున్నారు. అనంతరం రేణిగుంట నుంచి విజయవాడకు చేరుకోనున్నారు. డిసెంబర్ రెండో వారంలో తన నియోజకవర్గమైన కుప్పంలో చంద్రబాబు పర్యటించనున్నారు.

సభలో మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందాలి

- గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

అర్హులందరూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోవాలని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసేందుకు ఏర్పాటు చేసిన డిజిటల్ ప్రచార వాహనాన్ని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం ప్రణాం పథకాల అమలుపై అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బుర్రకథను కళాజాతా బృందం ప్రదర్శించింది. బాలాజీ విద్యాలయం, లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల చిన్నారులు స్వాగత గీతానికి, పర్యావరణహిత సేద్యం చేయడం ద్వారా భూమాతను పరిరక్షించుకోవాలనే సందేశాన్ని ఇస్తూ సాగిన గేయాలకు కూచిపూడి నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్ నాగిరెడ్డి, కలెక్టర్ పి.రాజాబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం

- 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'లో ప్రధాని మోడీ

ప్రజాశక్తి-శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)/ గోరంట్ల (సత్యసాయి జిల్లా)

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించుకొని రైతులకు అండగా నిలుస్తున్నామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర గురువారం ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం పాకల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. కనిగిరి మండలం చాకిరాల పంచాయతీ పరిధిలోని భూతంవారి పల్లికి చెందిన కె.వెంకటరమణమ్మ.. మోడీతో వర్చువల్‌గా మాట్లాడారు. ప్రభుత్వ పథకాల ద్వారా తనకు కలిగే ప్రయోజనాన్ని ఆమె వివరించారు. వ్యవసాయ రంగంపై తమ గ్రామం మొత్తం ఆధారపడి ఉంటుందని చెప్పారు. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే విధంగా డ్రోన్ ఉపయోగించడంపై గుంటూరు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 12 రోజులపాటు శిక్షణ పొందానని, తమ గ్రామంలో వ్యవసాయ పనులకు డ్రోన్ వాడడం మొదలుపెట్టామన్నారు. ప్రధానమంత్రి మోడీ మాట్లాడుతూ వికసిత్ భారత సంకల్పయాత్ర పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్, రాష్ట్ర నోడల్ ఆఫీసర్ రామచంద్రుడు మాట్లాడారు.

సత్యసాయి జిల్లా గోరంట్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల సీతారామన్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

- **కేంద్రమంత్రి నిర్మల సీతారామన్**

సత్యసాయి జిల్లా గోరంట్ల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద భారతదేశమంతటా 10 కోట్ల మందికి గ్యాస్ కనెక్షన్లు అందించామని, ఆంధ్రప్రదేశ్‌లో ఐదు లక్షల మందికి కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. బెంగళూరు నుండి విజయవాడకు ఎకనామిక్ కారిడార్లలో సత్యసాయి జిల్లాలోని పలు మండలాలను అనుసంధానం చేస్తూ సిక్స్‌లైన్ జాతీయ రహదారి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు వారి జీవనోపాధి మెరుగుపరుచుకుంటూ స్వయం ఉపాధి పొందడానికి రుణాలు అందించి ప్రతి మహిళను లక్షాధికారి చేయడమే లక్ష్యమని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ, ఉపాధి, గృహ నిర్మాణ, ఐసిడిఎస్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పాల్గొన్నారు.

'సర్వరాయ' గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిఐటియు ఘన విజయం

ప్రజాశక్తి - కడియం(తూర్పుగోదావరి జిల్లా)

తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరిలోని సర్వరాయ సుగర్స్ బాట్లింగ్ యూనిట్ (కోకో కోల)లో గురువారం జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిఐటియు అనుబంధ సంఘం శ్రీ సర్వరాయ సుగర్స్ లిమిటెడ్ బాట్లింగ్ యూనిట్ వర్కర్స్ యూనియన్ ఘన విజయం సాధించింది. మొత్తం 141 ఓట్లకు 134 ఓట్లు పోలయ్యాయి. పోలైన ఓట్లలో సిఐటియుకి 86, ఎఐటియుసికి 48 ఓట్లు వచ్చాయి. 38 ఓట్ల ఆధిక్యంతో సిఐటియు విజయం సాధించింది. ఫలితాల అనంతరం విజయోత్సవ సభ జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, ఎస్ఎస్.మూర్తి మాట్లాడారు. సిఐటియుని గెలిపించిన కార్మికులకు అభినందనలు తెలిపారు. కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం, ఇతర సమస్యలు పరిష్కారానికి సిఐటియు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సుందరబాబు, బి.రాజులోవ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పోలీసులకు వీక్లీ ఆఫ్ అమలు ఎన్నడు?

- ఖాళీలు భర్తీ చేయకుండా సాధ్యం కాదంటున్న ఎస్‌హెచ్‌ఒలు
- అత్యవసరాలకూ సెలవుల్లేవ్
- ఉత్తర్వులున్నా అమలుకాని వారాంతపు సెలవులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన వీక్లీ ఆఫ్ విధానం ఆచరణలో అటకెక్కింది. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రాగానే పోలీసుల సంక్షేమమే తమ తొలి ప్రాధాన్యతంటూ వీక్లీ ఆఫ్‌ల అమలు కోసం కమిటీ వేసింది. రాష్ట్రంలో 12,384 పోలీసుల ఖాళీలను భర్తీ చేస్తే వీక్లీ ఆఫ్‌లను అమలు చేయవచ్చని నివేదికను ఇచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో ఖాళీలను భర్తీ చేయకుండా వీక్లీ ఆఫ్ అమలు కోసం 2019 జూన్‌లో ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణం వీక్లీ ఆఫ్‌లు అమలులోకి వస్తాయని ప్రకటన చేసినా రాష్ట్రంలో ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరత వుండటంతో ఎక్కడా అమలు కావడం లేదు. వీక్లీ ఆఫ్‌లు అమల్లోకి రాకున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతియేటా అక్టోబరు 21న జరిగే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో దేశంలో ఏ ప్రభుత్వమూ అమలు చేయని రీతిలో తమ ప్రభుత్వం పోలీసులకు వీక్లీ ఆఫ్‌లు ఇస్తోందని ప్రకటిస్తున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పోలీసు ఖాళీలను భర్తీ చేసేందుకు 2022 సెప్టెంబరులో 6,100 కానిస్టేబుల్, 411 సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ మేర పోలీసులు కొత్తగా డిపార్ట్‌మెంట్‌లోకి వచ్చినా వీక్లీ ఆఫ్‌లు అమలవుతాయని ఆశించినా పోలీసులకు ఇప్పటికీ వీక్లీ ఆఫ్ అనేది కలగానే మిగిలింది. పోలీసు శాఖలో 6,511 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి ఏడాది దాటినా ఇప్పటి వరకూ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయలేదు. ప్రస్తుతం పోలీసు శాఖలో అన్ని విభాగాల్లో దాదాపు 18 వేల వరకూ ఖాళీలున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పోస్టులన్నీ భర్తీ చేయకుండా వీక్లీ ఆఫ్‌ను అమలు చేయడం సాధ్యం కాదని స్టేషన్ హౌస్ అధికారులు చెబుతున్నారు. సిబ్బంది కొరతతో పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కుటుంబాల్లో అనారోగ్యం వచ్చినా, శుభకార్యాలున్నా సెలవులు కూడా ఇవ్వని పరిస్థితి పోలీసు శాఖలో వుండటంతో మానసిక ఒత్తిళ్లకూ గురవుతున్నారు. ఖాళీలన్నీ భర్తీ చేసి వీక్లీ ఆఫ్‌ను అమలు చేయాలని పోలీసులు కోరుకుంటున్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నెం. eT-West-WAT-38-2023, తేది. 16.11.2023

పని పేరు: వాల్తేరు డివిజన్ యొక్క KK లైను పైన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/జగదల్‌పూర్ వారి పరిధిలో గిర్డర్ వంతెనలుపైన వరుసగా లిటైనర్స్ మరియు TOPI నట్స్ స్టీల్ చానెల్ స్లీపర్లుతో అమర్చుట ద్వారా ట్రాక్ మెయింటెనెన్స్ చేయుట.

సుమారు పని విలువ: ₹ 1,76,09,484.86. బయానా: ₹ 2,38,100/-. పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 12.12.2023న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆర్డరు ఇ-టెండర్లకు సంబంధించిన పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆర్డరు చెల్లుబాటు కానిదిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభ్యమౌతాయి. సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయబడినది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-824/O/23-24

తిరునాళ్లకు డబ్బులు ఇవ్వలేదని..
దళితుల గ్రామ బహిష్కరణ

- వారితో మాట్లాడితే పదివేలు జరిమానా
- ప్రకాశం జిల్లాలో దారుణం

ప్రజాశక్తి-శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

తిరునాళ్లకి డబ్బులు ఇవ్వలేదని ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం, శానంపూడి గ్రామంలోని అరుంధతి నగర్ (మాదిగ పల్లె)కాలనీలోని 17 కుటుంబాలను కుల బహిష్కరణతో పాటు గ్రామ బహిష్కరణ చేశారు. వారితో ఎవరైనా మాట్లాడితే రూ.10 వేలు జరిమానా విధిస్తూ .. డప్పు కొట్టి చాటింపు వేయించారు.

అరుంధతి నగర్‌లో ఉన్న మాతమ్మ తిరునాళ్ల సందర్భంగా కాలనీ వారి నుంచి చందాలు వసూలు చేశారు. కొందరు డబ్బులు ఇవ్వగా..మరికొందరు తర్వాత ఇస్తామని చెప్పారు. తిరుణాళ్ల తర్వాత 40 కుటుంబాల వాళ్లు డబ్బులు ఇవ్వగా 17 కుటుంబాలు వాళ్లు ఇవ్వలేదు. తాము చర్చికి వెళుతున్నామని, డబ్బులు కట్టబోమని చెప్పారు. నవంబర్ 29న మాతమ్మ జాతరకు డబ్బులు ఇవ్వని 17 కుటుంబాలను కుల బహిష్కరణతో పాటు గ్రామ బహిష్కరణ చేస్తున్నామని కుల పెద్దలు చాటింపు వేయించారు. వారితో ఎవరైనా మాట్లాడితే రూ.10 వేలు జరిమానా విధిస్తామని డప్పు కొట్టి చాటింపు వేయించారు. దీంతో ఆ 17 కుటుంబాల వారు గ్రామంలోని సచివాలయంలో ఫిర్యాదు చేశారు. వారు పట్టించుకోకపోవడంతో శింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించడంతో బాధితులు అక్కడికి వెళ్లి ఫిర్యాదు ఇచ్చారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

విద్యార్థినులపై తేనేటీగల దాడి

- 30 మంది అస్వస్థత

ప్రజాశక్తి - కదిరి టౌన్

సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థినులపై తేనేటీగలు దాడి చేశాయి. దీంతో వారు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థినుల సమాచారం మేరకు.. మధ్యాహ్న భోజనం సమయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులతో పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు పరిశుభ్రత పనులు చేయించారు. ఈ క్రమంలో ఒక్కసారిగా వారిని తేనెటీగలు చుట్టుముట్టాయి. తేనేటీగలు కుట్టడంతో 30 విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు వారిని హుటాహుటిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు. పాఠశాలలో సిబ్బంది ఉన్నప్పటికీ విద్యార్థినుల చేత పనులు ఎందుకు చేయిస్తున్నారని విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రశ్నించారు. తాము విద్యార్థినుల చేత ఎలాంటి పనులు చేయించలేదని, విద్యార్థినులు అస్వస్థతకు గురైన సమయంలో అక్కడ ఎలాంటి తేనేటీగలు లేవని పాఠశాల హెచ్ఎం పేర్కొన్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

విద్యార్థులతో సెల్ఫీ దిగుతున్న లోకేష్

రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం

- యువగళం పాదయాత్రలో లోకేష్

ప్రజాశక్తి - తాళ్లరేవు (కాకినాడ జిల్లా)

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చేతగాని పాలన కారణంగా వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. 213వ రోజు యువగళం పాదయాత్ర గురువారం కోనసీమ జిల్లా ముమ్మిడి వరంలోని సుంకరపాలెం క్యాంపు సైటు నుంచి ప్రారంభమై తాళ్లరేవు మండలం లచ్చిపాలెం వద్ద కాకినాడ జిల్లాలోకి ప్రవేశించింది. తొలుత పటవల, ముమ్మిడివరం నియోజకవర్గంలోని రైతులు లోకేష్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. నాలుగున్నరేళ్లుగా వ్యవసాయ పంటలకు మద్దతు ధర లభించడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. రైతుల ఆత్మహత్యల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో ఉందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటల బీమా పథకాలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అధికారంలోకి వస్తే రైతులందర్నీ ఆదుకుంటామన్నారు. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకూ ఏటా రూ.20వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. తాళ్లరేవు సెంటర్‌లో ఇసుక నావ కార్మికులు, భవన నిర్మాణ రంగ కార్మికులు లోకేష్‌ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇసుక ర్యాంపులపై ఆధారపడి జీవిస్తున్న వందలాది కుటుంబాలు జీవనాధారం కోల్పోయాయన్నారు. చొల్లంగిపేటలో ఏర్పాటు చేసిన క్యాంపు సైటు వద్దకు యాత్ర చేరుకుంది.

ఎఎజి పొన్నవోలుపై చర్యలు తీసుకోవాలి

- సిఎస్‌కు టిడిపి నేత వర్ల ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ తీర్పుపై న్యాయ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడిన అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డిని సచివాలయంలో గురువారం కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పొన్నవోలు కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని, వెంటనే ఆయనపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు నమోదు చేసి, తప్పుడు సాక్ష్యాలు సృష్టించడమే ప్రధాన విధిగా ఎఎజి కదలికలు ఉన్నాయని విమర్శించారు. సిఎం జగన్ కళ్లల్లో ఆనందం కోసమే చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సిఎస్‌ను కలిసిన వారిలో టిడిపి ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు, అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, మహిళా అధికార ప్రతినిధి కంభంపాటి శిరీష తదితరులు ఉన్నారు.

ఎన్నికల వేళ జగన్ బిసిల జపం : బుద్ధా వెంకన్న

ఎన్నికలు సమీపిస్తున్నాయనే సిఎం జగన్ బిసిల జపం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బిసి సబ్‌ప్లాన్ నిధులు రూ.75 వేలకోట్లు దారి మళ్లించారని ఆరోపించారు. జగన్ 56 ఉత్తుత్తి బిసి కార్పొరేషన్లు పెట్టి రూపాయి కూడా సాయం అందించలేదని విమర్శించారు.

నిర్వాసిత రైతులకు న్యాయం చేయండి

- కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌ను కోరిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - గోరంట్ల రూరల్

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రం సమీపంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన నాసన్, బెల్ కంపెనీకి భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్‌ను సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ కోరారు. నాసన్ అభివృద్ధి పనులను పరిశీలించడానికి కేంద్ర మంత్రి వస్తున్న నేపథ్యంలో భూములు కోల్పోయిన వందలాది మంది రైతులు గురువారం ఉదయం నాసన్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో దాదాపు ఎనిమిది గంటల పాటు నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని పాలసముద్రం, చిన్న బాబయ్యపల్లి గ్రామాలకు చెందిన చిన్న, సన్నకారు దళిత, రైతులు 1150 ఎకరాల భూమిని నాసన్, బెల్ కంపెనీల భూ సేకరణలో భూములు కోల్పోయారన్నారు. పరిహారం అందించడంలో ప్రభుత్వం వివక్ష చూపిందని, అగ్రవర్ణాల రైతులకు ఒకరకంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు మరో రకంగా పరిహారం అందజేసిందని విమర్శించారు. అన్ని వర్గాలకు సమానంగా భూ పరిహారం అందాలని డిమాండ్ చేశారు. ఆందోళన ప్రాంతానికి పోలీసులు చేరుకుని నాయకులతో మాట్లాడారు. కేంద్ర మంత్రికి సమస్యను వివరించేందుకు నలుగురు ముందుకు రావాలని పోలీసులు కోరారు. దీంతో సిపిఎం నాయకులు ఇంతియాజ్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పెద్దన్న, ప్రవీణ్, బాధితురాలు గంగమ్మ ముందుకు వచ్చారు. కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. పరిహారం అందించడంలో రైతుల పట్ల వివక్ష చూపరాదని, అలసత్వం వహించరాదని కోరారు. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. సత్యసాయి జిల్లా కలెక్టర్‌ను పిలిచి పది రోజుల్లోపు రైతుల పరిహార విషయం తేల్చాలని ఆదేశించారు. ఈ విషయంపై తాను ఫోను ద్వారా సంప్రదిస్తానని చెప్పారు. దీంతో నాయకులు, నిర్వాసితులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, సిఐటియు మండల అధ్యక్షులు వెంకటేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, గంగాధర, భూ నిర్వాసితులు గంగమ్మ, రమీజా, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి సమస్యను వివరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్

ICICI Home Finance

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెడ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి -కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా

శాఖ కార్యాలయం: గ్రౌండ్ ఫ్లోర్, 47-9-14, గంటా ఆర్కెడ్, 3వ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఎ.పి.530016

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]

స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖాపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా అవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

(క్ర. సం)	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నంబరు	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	శ్రీరూప జాస్తి (రుణగ్రహీత), మనోజ్ కుమార్ ఆరుమళ్ల (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: LHVPM00001291831	ఫ్లాట్ నం.105, లక్ష్మీ గణపతి ఎస్టేట్, అవని అవెన్యూ, కోదూరు విల్లా సింహాద్రి వద్ద, ఇంజనీరింగ్ కాలేజీ రోడ్డు, సర్వే నం.188/124/5పి, 10 నుండి 42, 189/2పి, 3పి, 4ఎపి, 4బి, 219/45పి, 46పి, 47పి ద్వారా కవర్‌చేయబడిన ఎల్ పి నం.78/2016, బతజంగలపాలెం గ్రామం, సబ్బవరం మండలం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్-31035.	Rs. 9,57,328/- నవంబర్ 17, 2023	Rs. 11,66, 400/- Rs. 1,16, 640/-	డిసెంబర్ 11, 2023 11:00 AM-03:00 PM	డిసెంబర్ 19, 2023 02:00 PM-03:00 PM
2.	అనిల్ కుమార్ సింగవరపు (రుణగ్రహీత) అంబటి జ్యోతి (సహ రుణగ్రహీత) లోన్ ఎకౌంట్ నం.: LHVPM00001300608	డో.నం.7-425 వద్ద, ఎస్.నం.15-1, వార్డు నం.9, బ్లాక్ నం.42, శివులయం వీధి, సంగివలస గ్రామం, విశాఖపట్నం జిల్లా.	Rs. 57,24,376/- నవంబర్ 23, 2023	Rs. 98,79, 408/- Rs.9,87, 950/-	డిసెంబర్ 11, 2023 11:00 AM-03:00 PM	డిసెంబర్ 19, 2023 02:00 PM-03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబిక్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 18 డిసెంబర్, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖాదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.

కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, 47-9-14, గంటా ఆర్కెడ్, 3వ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఎ.పి.530016 లేదా 18 డిసెంబర్, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, గ్రౌండ్ ఫ్లోర్, 47-9-14, గంటా ఆర్కెడ్, 3వ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఎ.పి.530016 లేదా 18 డిసెంబర్, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-అక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి విశాఖపట్నం వద్ద చెల్లించాలి.

తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా బిందర్ల దాఖలు, 022-69974300 మీద ఐసిఐసిఐ